

**అయుత చండీయాగ శోభాయాత్రకు ఘనంగా ఏర్పాట్లు** 2లో








# ఎమ్మెస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమలో భారీ పేలుడు..

- పేలుడుకు యజమాన్య నిర్లక్ష్యంతో ఈ ఘటన జరిగిందని కార్మికులు ఆరోపిస్తున్నారు
- పరిశ్రమలో సేఫ్టీ లేక యజమాన్యానికి ఒత్తిడి లోగై భరించలేకపోతున్నాం అంటున్న ఇతర రాష్ట్రాల కార్మికులు
- ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ గ్రామం
- బీహార్ కు చెందిన కార్మికుడు మృతిచెందగా పలువురి కార్మికులకు గాయాలు

2లో



2లో

## పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య



## ఎన్నికల సిబ్బందికి భోజన ప్రయాణ ఏర్పాట్లు లోటు లేకుండా చూడాలి : టీఎస్ యుటిఎఫ్

**కల్హే ర్. 16 డిసెంబర్.** ప్రజాజ్యోతి సంగారెడ్డి జిల్లాలోని గ్రామపంచాయతీ ఎన్నికలు మూడో విడత లో పాల్గొంటున్న ఎన్నికల సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ మరియు రిసీవింగ్ సెంటర్స్ నందు సరిపడా భోజనాలు మరియు తిరుగు ప్రయాణ ఏర్పాట్లు చేయాలని టి ఎస్ యు టి ఎఫ్ సంగారెడ్డి జిల్లా కమిటీ పక్షాన ఎన్నికల అధికారులు కు మెమోరాండం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై .జ్ఞాన మంజరి మాట్లాడుతూ నుండి ఎన్నికల విధులకు హాజరైనటువంటి సిబ్బందికి నారాయణఖేడ్. కల్హే ర్. సిర్గాపూర్. నిజాంపేట్. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు సరిపడా భోజనాలు ఏర్పాటు చేయనందున ఎన్నికల సిబ్బంది తీవ్ర అవస్థలకు గురయ్యారు. కావున రేపు రిసీవింగ్ సెంటర్ వద్ద నైనా ఇబ్బందులు లేకుండా తగినంత భోజనం ఏర్పాట్లు చేయాలని అదే విధంగా సుదూర ప్రాంతాలైన హత్నూర, పటాన్చెరు, గుమ్మడిదల ,జిన్నారం, మగడం పల్లి ,కోహిర్ తదితర ప్రాంతాల నుండి హాజరైన ఎన్నికల సిబ్బందికి తిరుగు ప్రయాణంలో బస్సులు ఏర్పాటు చేయాలని మరియు రిజర్వు సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు కే అశోక్ ,జిల్లా కోశాధికారి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి నరేష్, నాయకులు మాణిక్యం, విజయ్ కుమార్, స్వప్న, రాజు, సాయిలు, పాలాభిషేకం. అధికారులు పాల్గొన్నారు.

## అయుత చండీయాగ శోభాయాత్రకు ఘన ఏర్పాట్లు

### తూప్రాన్‌లో శనివారం అమ్మవారి మహా శోభాయాత్ర

### ఆలయ నిర్వాహకులు సోమయాజుల రవీంద్ర శర్మ

**తూప్రాన్ ప్రజాజ్యోతి డిసెంబర్ 20** శృంగేరి, కంచి, పుష్పగిరి జగద్గురువుల ఆశీస్సులతో, బ్రహ్మ శ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ గారి ఆధ్వర్యంలో తూప్రాన్ మండలం వెంకటాపురం లోని శ్రీ లలితా పరమేశ్వరీ దేవీ ఆలయంలో నిర్వహిస్తున్న అయుత చండీయాగం సందర్భంగా అమ్మవారి భవ్య శోభాయాత్రను ఈ శనివారం (తేదీ 20-12-2025) ఘనంగా నిర్వహించనున్నారు. ఈ శోభాయాత్ర తూప్రాన్ పట్టణంలోని శ్రీ బాలాంజనేయ స్వామి దేవాలయం నుంచి మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రారంభమై పట్టణ ప్రధాన వీధుల గుండా వైభవంగా కొనసాగనుంది. వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాలు, భక్తుల జయజయధ్వానాలతో అమ్మవారి శోభాయాత్ర పట్టణాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపనుంది. అయుత చండీయాగం సందర్భంగా నిర్వహిస్తున్న ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం వల్ల సకల దోష నివారణ, కుటుంబ సౌఖ్య సంపదలు, శాంతి సమృద్ధి కలుగుతాయని శ్రీ లలితా పరమేశ్వరి ఆలయ నిర్వాహకులు రవీంద్ర శర్మ తెలిపారు. కావున అమ్మవారి భక్తులందరూ పెద్ద సంఖ్యలో హాజరై, శోభాయాత్రలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు పేరు పేరునా ఆహ్వానించారు. ఈ మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమానికి తూప్రాన్ పట్టణం నుంచే కాకుండా పరిసర గ్రామాల నుంచి కూడా భక్తులు తరలిరావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమలో భారీ పేలుడు



**మనోహరాబాద్, డిసెంబర్ 16 ( ప్రజా జ్యోతి)** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో రెండో పారిశ్రామిక ప్రాంతంగా చెప్పుకోబడుతున్న. చెట్ల గౌరారం రామ శివార్లో ఉన్న ఎమ్మెస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమ లో బాయిలర్ రియాక్టర్ ఫీలింగ్ బీహార్ కు చెందిన వ్యక్తి మృతి చెందడంతో పలువురు కార్మికులకు గాయాలు కాగా వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఎమ్మెస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమ యజమాన్యం నిర్లక్ష్యంతోనే ఈ జరిగినట్లు గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. చెట్ల గౌరారం గ్రామ శివారులో ఉన్న ఎమ్మెస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమ రంగయ్యపల్లి గ్రామానికి ఆనుకొని ఉండడంతో రియాక్టర్ పేలి భారీ శబ్దాలతో రంగయ్యపల్లి గ్రామ ప్రజలు ఉలిక్కి పడడంతో రేకులు ఇల్లు దంసమయ్యాయి. ఈ విషయంపై పరిశ్రమ అధికారులకు ఫోన్ చేయగా ఆ పరిశ్రమలో జరిగిన ఇద్దరికి ఇంజూరయ్యాయని ప్రజా జ్యోత్తో తెలిపారు. రంగేపల్లి గ్రామ ప్రజలు ఈ పరిశ్రమను ఎత్తివేసి మాకు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రజా సేకరణలో కూడా ఎక్స్ టెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయొద్దని చెప్పిన కూడా అప్పటి కలెక్టర్ ఎలా పర్మిషన్ ఇచ్చారో తెలపాలని రంగయ్య పల్లి గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి సిద్ధ శుద్ధి ఉంటే ఈ పరిశ్రమను ఇక్కడి నుంచి తరలించి గ్రామానికి మేలు చేయాలని రంగయ్య పల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు. రాత్రి వేళలో ఎమ్మెస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమ వల్ల శబ్దాలు రావడంతో నిద్ర లేక రోగాల బారిన పడుతున్నామని రంగయ్య పల్లి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం. పరిశ్రమల అధికారులకు చిత్తశుద్ధి లేక నెలవారి మామూలు తీసుకొని పరిశ్రమల పట్ల సిద్ధ శుద్ధి లేక నేను కాడికి దోచుకుంటున్నారని రంగయ్యపల్లి గ్రామ ప్రజలు వాపోతున్నారు.

# సంగారెడ్డి జిల్లా లోని మూడవ విడత గ్రామ పంచాయతీ పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

**కల్హే ర్ /సంగారెడ్డి,16. డిసెంబర్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు.

మూడవ విడతలో జిల్లాలోని కల్హేర్, కంగ్టి, మనూర్, నాగల్ గిద్ద, నారాయణఖేడ్, నిజాంపేట్, న్యాల్కల్, సిర్గాపూర్ మండలాల్లో ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. ఈ మండలాల్లోని 234 సర్పంచ్ స్థానాలకు గాను 27 స్థానాలు ఏకగ్రీవం కాగా, మిగిలిన 207 సర్పంచ్ స్థానాలకు పోలింగ్ జరుగనుంది.

అలాగే 1960 వార్డు మెంబర్ స్థానాలకు గాను 422 వార్డులు ఏకగ్రీవం కాగా, ఒక వార్డులో సింగిల్ నామినేషన్ అభ్యర్థి ఉపసంహరణ చేసుకున్న కారణంగా 1537 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

మూడవ విడత ఎన్నికలు జరగనున్న 8 మండలాల్లో మొత్తం 2,25,483 మంది ఓటర్లు ఉన్నారని, అందులో 1,13,019 మంది పురుషులు, 1,12,456 మంది మహిళలు, 8 మంది ఇతరులు ఉన్నారని ఆమె వివరించాం పోలింగ్ నిర్వహణకు గాను 1769 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందుకు 2477 మంది పోలింగ్ అధికారులు (పి.ఓ.లు), 2762 మంది ఓపిఓ లు, 8 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు, 351 పోలింగ్ కేంద్రాలలో వెబ్‌కాస్టింగ్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.

**డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వివరాలు:**

కల్హేర్ మండలం కల్హేర్ జడ్పీహెచ్ఎస్ కంగ్టి మండలం %-% తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ / జూనియర్ కళాశాల మనూర్ మండలం జడ్పీహెచ్ హైస్కూల్ నాగల్ గిద్ద మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ నారాయణఖేడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిజాంపేట్ మండలం నిజాంపేట్ జడ్పీహెచ్ఎస్ సిర్గాపూర్ మండలం ఎంపీడీవో కార్యాలయ న్యాల్కల్ మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు రైతు వేదిక లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని, పారదర్శక ఎన్నికలకు సహకరించాలని కలెక్టర్ కోరారు.



## గ్రామ పంచాయతీ ఎన్నికలకు వెల్దుర్తి మండలంలో విస్తృత ఏర్పాట్లు

### డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించిన ఆర్డీవో జయచంద్ర రెడ్డి

**వెల్దుర్తి ప్రజాజ్యోతి డిసెంబర్ 16**

వెల్దుర్తి మండలంలో రేపు జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి వెల్దుర్తి మండలంలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించి, అక్కడ కొనసాగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే రిటర్నింగ్ అధికారులు ( ఆర్వోలు), ప్రెసైడింగ్ అధికారులు ( పిఓలు), అసిస్టెంట్ ప్రెసైడింగ్ అధికారులు ( ఏపీవోలు), జోనల్ అధికారులు మరియు ఇతర ఎన్నికల సిబ్బందితో ఆర్డీవో సమావేశమై కీలక సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియ ఎక్కడా లోపాలు లేకుండా సజావుగా సాగాలని, ప్రతి అధికారి తనకు కేటాయించిన బాధ్యతను పూర్తి స్థాయిలో నిర్వర్తించాలని ఆదేశించారు. అలాగే, పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ వెల్దుర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ వార్డ్ మెంబర్ అభ్యర్థులు జాగ్రత్త..

## సర్పంచ్ వార్డు మెంబర్లు లెక్కలు చెప్పాల్సిందే..

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

సర్పంచ్, వార్డు మెంబర్లుగా పోటీ చేసిన అభ్యర్థులు 45 రోజుల్లోగా ఎన్నికల ఖర్చును ఎంపీడీఓలకు తెలియజేసి, రశీదు తీసుకోవాలి. లేకుంటే వేటు పడే అవకాశం ఉంది. ఇటీవల జరిగిన గ్రామ పోటీ చేసిన అభ్యర్థులు తమకు గుర్తులు కేటాయిం చిన నాటి నుంచి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు అయిన ఖర్చుల వివరాలు ఎంపీడీఓలకు సమర్పించాలి. 45 రోజుల్లోపు ఎన్నికల ఖర్చులు చెప్పాలి. చెప్పకపోతే మూడేళ్లపాటు పోటీకి అనర్హుడిగా ప్రకటన గెలిచిన వారైతే పదవి కోల్పోయే ప్రమాదంపంచాయతీ ప్రతినిధులుగా ఎన్నికైన వారు, మేమే గెలిచాం. ఇక గ్రామానికి మేమే రాజులం అనే భావన వీడి.. సేవకులం అనే బాధ్యతను గుర్తిం చాలి. వారికి అధికారాలే కాదు.. కొన్ని బాధ్యతలు ఉన్నాయి. వాటిని ఏ మాత్రం మరిచినా.. కుర్చీకే ఎసరు రావచ్చు. పంచాయతీరాజ్ చట్టం - 2018 స్థానిక పాలకులకు పగ్గాలు వేసి, అవి ప్రజల చేతికిచ్చింది. 2011 జనాభా లెక్కల ప్రకారం 5వేలు, అంతకన్నా ఎక్కువ జనాభా ఉన్న పంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థికి రూ. 2.50 లక్షలు, వార్డు సభ్యునికి రూ. 50 వేలు ఖర్చు చేయాలి. 5వేల కన్నా జనాభా కంటే తక్కువగా ఉన్న గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థికి రూ. 1.50 లక్షలు, వార్డు సభ్య నికి రూ. 30 వేల వరకు ఖర్చు చేయొచ్చు. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన రోజు నుంచి 45 రోజుల లోపు సర్పంచ్, వార్డు



మెంబర్లకు పోటీ చేసిన అభ్య ర్థులు ఎంపీడీఓకు నిర్దేశిత పద్ధతిలో లెక్కలు చెప్పాలి. సకాలంలో లెక్కలు చూపకపోతే రాష్ట్ర ఎన్నికల కమిషన్ పంచాయతీ రాజ్ చట్టం- 2018 కింద సదరు అభ్యర్థులు మూడేళ్లు ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయకుండా అనర్హుడిగా ప్రకటిస్తుంది. ఒకసర్పంచ్ లు కనీసం నెలకోసారి వం. చాయతీ పాలకవర్గ సమావేశం, రెండు నెలల కోసారి గ్రామసభ నిర్వహించాలి. లేకుంటే పదవి కోల్పోయే అవకాశం ఉంటుంది.

**బాధ్యతలో విఫలమైతే చర్యలే**

పంచాయతీ వార్షిక ఆడిట్లు, లెక్కలు పూర్తి చేయ "కపోయినా పదవి నుంచి బాధ్యతలో తొలగిస్తారు. అవినీతి విఫలమైతే ఆరోపణలు నిరూపిమైతే చర్యలే.. అనర్హత వేటు పడుతుంది. పర్యావరణ పరిరక్షణలో చురుకుగా వ్యవహరించాలి. మొక్కలను నాటడం, అందులో 85 శాతం మేర మొక్కలు బతికేలా చూడటం వారి బాధ్యత. ఇంటింటికీ శౌచాలయాలు నిర్మించేలా చర్యలు తీసుకుంటారు. పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థికి రూ. 2.50 లక్షలు, వార్డు సభ్యునికి రూ. 50 వేలు ఖర్చు చేయాలి. 5వేల కన్నా జనాభా కంటే తక్కువగా ఉన్న గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థికి రూ. 1.50 లక్షలు, వార్డు సభ్య నికి రూ. 30 వేల వరకు ఖర్చు చేయొచ్చు. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన రోజు నుంచి 45 రోజుల లోపు సర్పంచ్, వార్డు మెంబర్లకు పోటీ చేసిన అభ్య ర్థులు ఎంపీడీఓకు నిర్దేశిత పద్ధతిలో లెక్కలు చెప్పాలి. సకాలంలో లెక్కలు చూపకపోతే రాష్ట్ర ఎన్నికల కమిషన్ పంచాయతీ రాజ్ చట్టం- 2018 కింద సదరు అభ్యర్థులు మూడేళ్లు ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయకుండా అనర్హుడిగా ప్రకటిస్తుంది. ఒకవేళ అభ్యర్థి సదరు ఎన్నికల్లో గెలిచి, నిర్ణీత సమ యంలోగా ఖర్చు వివరాలు ఇవ్వకుంటే పదవిని కోల్పోయినట్లు ప్రకటిస్తుంది. సర్పంచ్లకు నెలకు రూ. 6500 గౌరవ వేతనం ఉంటుంది

# మర్యాదపూర్వకంగా మంత్రిని కలిసి..

## -ప్రత్యేకంగా గ్రామానికి రావాలని కోరిన కన్సాన్ పల్లి కాంగ్రెస్ నాయకులు

## -సానుకూలంగా స్పందించిన మంత్రి దామోదర

**అందోలు, డిసెంబర్16, (ప్రజాజ్యోతి):**

అందోల్ మండలం కన్సాన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచ్ ఎన్నికల ఫలితాలు వెలువడిన సందర్భంగా మంగళవారం సంగారెడ్డి లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి గ్రామానికి ప్రత్యేకంగా రావాలని మంత్రిని కోరారు. ఈ విషయమే సానుకూలంగా స్పందించిన మంత్రి తప్పకుండా గ్రామస్తులను త్వరలో కలిస్తానని మాట ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారము. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య



నాయకులు విజయానందాన్ని మంత్రితో పంచుకోగా.. మంత్రి స్వయంగా స్వహస్తాలతో మిఠాయిలు తినిపించి, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తెలుగు సునీత మహిపాల్ గెలుపులో కీలక పాత్ర పోషించిన వారందరినీ అభినందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు అవసరమైన నిధులు సమకూర్చేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజలకు పనులు చేసే విషయంలో జవాబుదారితనంగా వ్యవహరించాలని సూచించారు. మంత్రిని కలిసిన వారిలో మాజీ ఏఎంసి డైరెక్టర్ శేరీ వెంకట్ రెడ్డి, అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేష్ రావు, జాను, మహిపాల్, కృష్ణ, బాలయ్య, రమేష్ గౌడ్, వీరన్న, ఆబెద్ మియా, నర్సింలు, నాగభూషణం, నాగార్జున్ రెడ్డి, బాల్ రాజ్, వార్డు మెంబర్లు లక్ష్మి-మాణయ్య, కవితా-ప్రభు, రమాదేవి-దుర్గయ్య, బాలకృష్ణ, మోహన్, పెంటయ్య, యువ నాయకులు మణికంఠ, శివ సత్యం, రమేష్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పెద్ద నాయకులు ప్రచారం చేస్తే

# విజేతలు పెరిగేవారా?

## దిక్కులేక ఓడిపోయిన అభ్యర్థులు

## తాంబూలాలు ఇచ్చాము కనుక చావండి



రామాయంపేట ప్రజా జ్యోతి స్థానిక ఎన్నికలు రాష్ట్ర దేశ రాజకీయాలకు పునాదులు వంటి వి స్థానిక ఎన్నికలు గ్రామపంచాయతీలు రేపటి శాసనకర్తలకు సోపానాలు అధికార ప్రతిపక్ష పార్టీ కానీ స్థానిక ఎన్నికలకు ఆస్కారం లేకున్నా రాజకీయ పార్టీ తరపున అభ్యర్థులకు మద్దతు ఉంటేనే వారికి ఓటు బ్యాంకు ఏర్పడుతుంది రామాయంపేట మండలంలో అధికారం ఉన్న కాంగ్రెస్ పార్టీకి బిజెపి టిఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను గెలిపించుకొని దీటైన జవాబు ఇచ్చారని పరిశీలకులు అంటున్నారు రామయంపేట స్థానికంగా ఉన్న నాయకులు అభ్యర్థులను ఎంపిక చేయడంలో పూర్తి బాధ్యత వహించిన ప్రచారం చేయడానికి వారివే నూ దన్నులూగా లేకపోవడంతో కూడా బలపరిచిన అభ్యర్థులు ఓడిపోయామని ఆవేదం చెందుతున్నారు స్థానికంగా ఉన్న నాయకులు వారికి బాసటగా నిలిచి వారి వారి గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించకపోవడం పట్ల కూడా ఓడిపోయిన కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు ఆవేదన చెందుతున్నారు ఎమ్మెల్యే తరుపున మైనంపల్లి హనుమంతరావు స్వయంగా కొన్ని గ్రామాల్లో స్వయంగా తిరిగారు మాత్రమే ప్రచారం చేశారు సోత కాక నాయకులకు మండలంలో గుర్తింపు ఉన్న స్థానికంగా ఉన్న పెద్ద నాయకులు ప్రచారం చేయకపోవడం విచారకరమని ఓడిపోయిన అభ్యర్థులు వాపోతున్నారు

## పోలింగ్ కేంద్రం మార్చాలని మహదేవ్ పల్లి గ్రామస్తులు ఆందోళన



కల్హే ర్. 16. డిసెంబర్ట ప్రజా జ్యోతి.సంగారెడ్డి జిల్లాలో ని కల్హేర్ మండల పరిధిలోని మహదేవ్ పల్లి గ్రామంలో పోలింగ్ కేంద్రం మార్చాలని మంగళవారం గ్రామస్తులు ఆందోళన చేశారు. దీనికి స్పందించిన కల్హేర్ తహశీల్దార్ శివ శ్రీనివాస్, ఎస్ఐ రవి గౌడ్ గ్రామానికి చేరుకుని గ్రామస్థులతో మాట్లాడారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఇప్పుడు గ్రామ పంచాయితీ కార్యాలయంలో పోలింగ్ కేంద్రం ఏర్పాటుతో ఇబ్బంది ఉంటదనీ, కేంద్రం మార్చాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు వారి యొక్క వినతులను వినతి పత్రం ద్వారా ఉన్నతక అధికారులైన జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తహసీల్దార్ గ్రామస్తులతో తెలిపారు .

# సిబ్బంది మెరుగైన సమన్వయంతో పనిచేయాలి






## అదనపు ఎస్పి మహేందర్ రెడ్డి

నర్సాపూర్ (ప్రజాజ్యోతి) మూడవ విడత ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీస్ సిబ్బంది మెరుగైన సమన్వయంతో పనిచేయాలని అదనపు ఎస్పీ మహేందర్ రెడ్డి సూచించారు. పట్టణంలో జరిగే మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా నర్సాపూర్ సమీపంలోని బివిఆర్ఐటి కళాశాలలో మంగళవారం పోలీస్ సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ మహేందర్ రెడ్డి హాజరయ్యి మాట్లాడారు.. గతంలో జరిగిన మొదటి, రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలను అత్యంత శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించినందుకు అదనపు ఎస్పీ పోలీస్ సిబ్బందినిఅభినందించారు.

### ఓటరు స్వేచ్ఛకు భద్రత

ప్రతి ఓటరు ఎలాంటి భయాలు లేకుండా, స్వేచ్ఛాయుతంగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలి. ఎన్నికలు న్యాయ బద్ధంగా, పారదర్శకంగా నిర్వహించడంలో ప్రజల సహకారం చాలా కీలకమని ఎఎస్పీ అన్నారు.

### అప్రమత్తంగా ఉండాలి

ఎన్నికల సమయంలో అమలులో ఉండే ప్రవర్తన నియమావళి గురించి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, చట్ట విరుద్ధ ప్రచారాలు మరియు తప్పుడు సమాచార వ్యాప్తిపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట భద్రత చర్యలు చేపట్టిందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అనుసరించాల్సిన భద్రత ప్రోటోకాల్సును, తీసుకోవాల్సిన జాగ్రత్తలను సిబ్బందికి వివరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అదనపు ఎస్పీ స్పష్టం చేశారు. మూడో విడత ఎన్నికలు కూడా సజావుగా సాగేందుకు పోలీసు యంత్రాంగం సంసిద్ధంగా ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక సీఐ జాన్ రెడ్డి, ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పోలీస్ శాఖ ఎన్నికల ప్రజా సందేశం. ఓటర్ పాటించాల్సిన నిబంధనలు ఎస్సై రవి గౌడ్



కల్హే ర్.16. డిసెంబర్ ప్రజా జ్యోతి ఓటింగ్ రోజు ఓటరు పోలింగ్ కేంద్రంలో వెళ్లే విధానం ఓటు వేసే విధానం ఓటింగ్ రోజున ప్రతి ఓటరు కింది విధంగా క్రమశిక్షణతో ఓటు హక్కు వినియోగించుకోవాలి: పోలింగ్ కేంద్రానికి వెళ్లే విధానం. గుర్తింపు కార్డు తప్పనిసరి.ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్) లేదా ఎన్నికల కమిషన్ అనుమతించిన గుర్తింపు పత్రం తీసుకువెళ్లాలి. క్రమశిక్షణ పాటించాలి పోలింగ్ కేంద్రం వద్ద వరుసలో నిలబడి, పోలీస్ మరియు ఎన్నికల అధికారుల సూచనలు పాటించాలి. ప్రచార సామగ్రి నిషేధం బ్యాడ్జీలు, కండువాలు, పార్టీ గుర్తులు ఉన్న వస్తువులు తీసుకురావద్దు. . మొబైల్ ఫోన్లు పోలింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు తీసుకువెళ్లరాదు. ఓటు వేసే విధానం. పేరు ధృవీకరణ పోలింగ్ అధికారి వద్ద మీ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో ధృవీకరించాలి. వేలు ముద్ర మీ ఎడమ చేతి చూపుడు వేలికి మరచిపోని సిరా (ఇంక్) వేస్తారు. బ్యాలెట్ పేపర్ ఎన్నికల విధానం ప్రకారం బ్యాలెట్ పేపర్ లేదా ఈవిఎం ద్వారా ఓటు వేయాలి.. రహస్యంగా ఓటు ఓటు వేయడం పూర్తిగా రహస్యంగా చేయాలిబీ ఇతరులకు చూపరాదు. ఒక్క ఓటు మాత్రమేప్రతి ఓటరుకు ఒకే ఒక్క ఓటు హక్కు ఉంటుంది ముఖ్యమైన నిషేధాలు పోలింగ్ కేంద్రంలో గొడవలు, గందరగోళం చేయరాదుఓటు వేసిన ఫోటోలు / వీడియోలు తీయరాదు ఇతరుల ఓటు హక్కును ప్రభావితం చేయరాదు ప్రజలకు విజ్ఞప్తిప్రజలందరూ పోలీస్ మరియు ఎన్నికల అధికారులకు సహకరించి, శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా ఓటింగ్ జరిగేలా స్థానిక నాయకులు ప్రజలు అందరు సహకరించగలరని స్థానిక పోలీసులు తెలియజేస్తున్నారు.



## మానవత్వం చాటుకున్న ఎస్పీ

### ప్రమాద బాధితుడికి తక్షణ సహాయం

### మెదక్ జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు

నర్సాపూర్ (ప్రజాజ్యోతి) నర్సాపూర్ పట్టణంలో మానవత్వం ఉట్టిపడే సంఘటన చోటుచేసుకుంది. మంగళవారం రెడ్ ఫోర్ట్ రెస్టారెంట్ ఎదుట జరిగిన రోడ్డు ప్రమాదంలో రెడ్డిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి ద్విచక్ర వాహనం నుండి పడిపోయి తీవ్ర రక్తస్రావంతో రోడ్డుపై విలవిలలాడుతున్న సమయంలో మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు దైవదూతలగా స్పందించారు. శివంపేట నుంచి మెదక్ వైపు ప్రయాణిస్తున్న ఎస్పి ఈ ప్రమాదాన్ని గమనించి క్షణం ఆలస్యం చేయకుండా వాహనాన్ని ఆపి సహాయక చర్యలకు దిగారు. బాధితుడి పరిస్థితి తీవ్రతను వెంటనే గుర్తించిన ఎస్పీ అక్కడే ఉన్న ఆర్ఐ శైలేందర్‌కు గాయపడిన వ్యక్తినీ వెంటనే సమీప ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ప్రమాద బాధితుడిని తక్షణమే అంబులెన్స్ సహాయంతో ఆస్పత్రికి తరలించారు. మరికొందరు సిబ్బంది ప్రమాద స్థలంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా నియంత్రణ చేపట్టారు.

